# మనం

## కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

గురువారం | 7 | మే | 2026 | పేజీలు: 9


## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



8 లో



6 లో

# ముఖ్యమంత్రి పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు

**కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమష్టిగా కృషిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

ఈ నెల 9వ తేదీన ఎ.కొండూరు మండలం మాధవరంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు.బుధవారం స్థానిక స్వర్ణ గ్రామం కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులతో సమావేశం నిర్వహించారు.



-విజయవాడ, మనంబ్యూరో



6 లో

## కళాకారులకు చేయూత
## కొండపల్లి బొమ్మలకు కొత్త దిశ

ఎక్స్‌పిరియన్స్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ లక్ష్మీశ

**మినీ మహానాడు**

8 లో

# అభివృద్ధి పథంలో... తెలుగు తమ్ముళ్ల సంకల్పం

రెండేళ్లలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు

మహానాడును విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు



## కిశోరి బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



**పామర్రు మే 6,మనం న్యూస్ :** సమాజంలో యుక్త వయసులో గల బాలికలు తమ ప్రతిభ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు ఎస్ రాజేశ్వరి పేర్కొన్నారు. కిషోరి వికాస కార్యక్రమంలో భాగంగా పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం సెక్టార్ పరిధిలోని మంటాడ 3 వ అంగన్వాడి కేంద్రంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాక్కులు లైంగిక వేధింపుల నుంచి రక్షణ,లింగ అసమానత, సైబర్ రక్షణ, మహిళా సాధికారత తదితరాంశాలపై కిషోరి బాలికల కు అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల జరిగే అనర్ధాలను రాజేశ్వరి వివరించారు. జూన్ 9 వరకు నిర్వహించే ఈ వేసవి శిబిరాలను అంగన్వాడి పరిధిలో గల కిషోరి బాలికలు వినియోగించుకో వాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ పరిధిలోని కిశోరి బాలికలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**▶▶ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, వృద్ధుల వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో యువ నేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్**



**జగ్గయ్యపేట మే 06 మనం న్యూస్ః** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సేవారంగంలో ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎందరికో చేయూతను అందిస్తున్నాయని జనసేన పార్టీ యువ నేత వార్డ్ కౌన్సిల్ సభ్యులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి-ఫోర్ కార్యక్రమం భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, నిరుపేద వయోవృద్ధులకు పౌష్టికాహారం మరియు వైద్య సహాయం అందించారు. మొత్తం రూ.25000 విలువైన సహాయాన్ని ట్రస్ట్ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ యువనాయకులు, వార్డ్ కౌన్సిలర్ సామినేని ప్రసాద్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు. కొన్ని దశాబ్దాలుగా ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. శ్రీ స్వామి రామానంద సరస్వతి ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు రూ.10,000 విలువైన పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదనంగా, గుండె రంధ్రంతో బాధపడుతున్న జగ్గయ్యపేటకు చెందిన 10 ఏళ్ల చిన్నారి ప్రీతంకు గతంలో రూ.12,000 ఆర్థిక సహాయం అందించగా, ప్రస్తుతం నెలవారీ మందుల కోసం రూ.1,500 సహాయం చేశారు. అలాగే ఇద్దరు వయోవృద్ధులకు రూ.18,000 విలువ చేసే వినికిడి యంత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-ఫోర్ కార్యక్రమానికి తమ ట్రస్ట్ భాగస్వామ్యం అవుతూ పౌష్టికాహార లోపం తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి దేసు రామచంద్ర సహకరించగా, ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధి సిహెచ్ కోటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం స్వచ్ఛతకు మారుపేరుగా నిలపాలి



**▶▶ జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి**

**మచిలీపట్నం మే6(మనం న్యూస్ ):** జిల్లాలోప్రతి గ్రామం స్వచ్ఛతకుమారుపేరుగా నిలిపేందుకు క్షేత్రస్థాయిఅధికారులు ప్రత్యేకశ్రద్ధవహించాలని డిపిఓ ధనలక్ష్మి పిలుపునిచ్చారు. స్వచ్ఛ పదం కార్యక్రమం జిల్లాపంచాయతీ అధికారిణి ధనలక్ష్మి వేకువ జామున మచిలీపట్నం పరిధిలోని పోతేపల్లి గ్రామంలో ప్రారంభించారు .ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలు, మండల ప్రధాన కేంద్రాలు, హైవేల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రత్యేకంగామండలం నుంచి వెళ్లే కనెక్టివిటీ రోడ్లు, ప్రతి పల్లెలోని ప్రధాన రహదారులు, హైవేలకు అనుసంధాన మార్గాలు శుభ్రంగాఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామం స్వచ్ఛతకు మారుపేరుగా నిలవాలని, పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ప్రతి బుధవారం ప్రత్యేక ప్రణాళిక సిద్ధంచేసుకుని స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సమన్వయంతో పనిచేసి పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు.

## 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తపోవన్ విద్యార్థులను సత్కరించిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, మే 06 మనం న్యూస్ః** జగ్గయ్యపేట పట్టణంలోని తపోవన్ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు బుధవారం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులు: వి. గోపిక సాహితి - 595/600, బి. వర్షిత - 594/600, వి. జాత్విక - 592/600, సి. హెచ్. సాహితి - 585/600, కె. అమృత - 584/600, యస్. కె. అర్షియా తబసుమ్ - 582/600 వారిని అభినందిస్తూ, సత్కరించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉదయభానుఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తపోవన్ విద్యాలయం డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ , ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ మందడపు సుధీర్ , పెనుగంచిప్రోలు మాజీ ఎంపీపీ గుడపాటి శ్రీనివాసరావు ,అలాగే పెనుగంచిప్రోలు బ్రాంచ్ ప్రిన్సిపాల్ గుమ్మడపు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## సర్వత్రా కమల వికాసంలో కనిపించిన షా చాణక్య నీతి

**గాంధీనగర్ మే 6 మనం న్యూస్:** భారత రాజకీయాల ఆధునిక చాణక్యుడుగా పిలువబడే అమిత్ షా,నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అడుగుపెట్టిన వేళనే, కేవలం అధికార మార్పును మాత్రమే బెంగాల్ కోరుకోవడం లేదని, కోల్పోయిన తమ గుర్తింపును తిరిగి పొందాలని చూస్తోందని గ్రహించారు. అధికార మార్పిడి కోసండిల్లీలోని ఏసీ గదులను వదిలి,బెంగాల్ వీధులను తన స్థావరంగా చేసుకున్నారు.బెంగాల్లో భారతీయ జనతా పార్టీ ఎదుగుదల ఒక్కరోజు అద్భుతం కాదు,అది అమిత్ షా నేతృత్వంలో దశాబ్దకాలం పాటు చేసిన పట్టుదల ఫలితం. 2021 ఎన్నికల నాటికి,బీజేపీ బలం మూడు నుండి 77 సీట్లకు పెరిగితే,ఇప్పుడు, 207 సీట్ల భారీ సంఖ్యను సాధించడం అనేది షా సంస్థాగత నైపుణ్యానికి నిదర్శనం. ఈ ఎన్నికల పోరాటంలో అత్యంత ఆసక్తికరమైన,చారిత్రాత్మక ఘట్టాలలో ఒకటి భవానీపూర్లోని పోటీ. మమతా బెనర్జీకి అభేద్యమైన కంచుకోటగా పరిగణించబడే ఈ ప్రాంతంలో ఆమె ఓటమి,సరైన వ్యూహం,ప్రేరణ పొందిన కార్యకర్తల మద్దతు ఉంటే పటిష్టమైన కోటలను సైతం జయించవచ్చని షా నిరూపించారు. మోదీ మ్యాజిక్ ప్రజల హృదయాలను తాకగా, షా ఫ్యాక్టర్ ఆ మద్దతును ఓట్లుగా మార్చింది. బెంగాల్ ఇప్పుడు మరోసారి సోనార్ బంగ్లాగా మారే దిశగా నూతన ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది.

## ముత్యాలమ్మ అమ్మ వారి దేవాలయ పునర్ నిర్మాణం

**▶▶ మాజీ హోంశాఖ మంత్రి వీసంత నాగేశ్వరరావు కృషి ఫలితంగానే**

**నందిగామ, మే6,(మనం న్యూస్)ః** నందిగామ మండలం ఐతవరం గ్రామంలో ముత్యాలమ్మ అమ్మ వారి దేవాలయ పునర్ నిర్మాణం కోసం రూ 60 లక్షల రూపాయల నిధుల మంజూరు. మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు స్వగ్రామమైన ఐతవరం గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి దేవాలయం శిధిలమైపోగా గ్రామస్తులు అందరు కలిసి పెద్దాయన వసంత నాగేశ్వరరావు ని కలిసి గ్రామం లో శిధిలమైపోయిన ముత్యాలమ్మ అమ్మ వారి దేవాలయం పునర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో వసంత నాగేశ్వరరావు దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి ని స్వయంగా కలిసి దేవాదాయ శాఖ ద్వార నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు తో కూడా మాట్లాడి వారి సహకారం కూడా తీసుకున్నారు. ఎమ్మెల్యే సౌమ్య కూడా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ముత్యాలమ్మ అమ్మ వారి దేవాలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖ నుంచి సిజియఫ్ ఫండ్ ద్వారా రూ 60 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు. వసంత నాగేశ్వరరావు పలుసార్లు మంత్రి అనం రామనారాయణ రెడ్డి ని గ్రామ పెద్దలతో వెళ్ళి స్వయంగా కలిసి తమ గ్రామం లోని దేవాలయం నిర్మాణం కోసం రూ 60 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామస్తులు వసంత కుటుంబానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




# ఉత్పత్తి దారుల సంస్థల ఏర్పాటుతోనే రైతులకు అధిక ఆదాయం



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

పామర్రు, మే 6(మనం న్యూస్)ః జిల్లాలో రైతులు అధిక ఆదాయం పొందేందుకు విరివిగా ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలోని చాగంటిపాడు గ్రామంలో శ్రీ విగ్నేశ్వర రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారు 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసుకున్న పసుపు,మిరప ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులందరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి రైతుల ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుండి లబ్ధి పొందేందుకు చాలా పథకాలు ఉన్నాయన్నారు. ఇందుకోసం ఎవరైనా సంప్రదిస్తే ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తామన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్ ప్రాంతంలో అమూల్ పాడి పరిశ్రమ ఎంతో పేరు గడిచిందన్నారు. అక్కడ ఎన్నో ఏళ్ల కిందటే పాలు పోసే రైతులు అందరూ కలిసి ఒక సంస్థగా ఏర్పడి సమిష్టిగా లాభాలు పొందుతున్నారన్నారు. అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు వినియోగదారులకు మధ్య మధ్య దళారుల వ్యవస్థ ఉండడంతో రైతులు ఎప్పుడూ నష్టపోయేవారన్నారు. ఆ నష్టాలను అధిగమించే ఉద్దేశంతోనే అదనపు ఆదాయం పొందేందుకే రైతులందరూ కలిసి రైతు ఉత్పత్తిదారుల సంస్థను( ఎఫ్ పి ఓ లను) ఏర్పాటు చేసుకోవాలన్నారు. మధ్య దళారులు చేసే పనిని రైతు బృందం చేసుకుంటే వారికే అధనపు ఆదాయం లభిస్తుందన్నారు.ఆ ఆదాయాన్ని అందరూ సరి సమానంగా పంచుకునే వీలు కలుగుతుందన్నారు. ప్రస్తుతం 35 లక్షల రూపాయల విలువతో పసుపు యూనిట్ ఏర్పాటు చేసుకున్నారని, అందులో ప్రభుత్వం 35% రాయితీ ఇస్తుందన్నారు. రైతు రాజుగా, పారిశ్రామికవేత్తగా ఎదగాలంటే రైతు తాను పండించే పంటల అమ్మకం ధరలో అత్యధిక భాగం అతనికి దక్కితేనే సాధ్యమ సాధ్యమవుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనశాల సందర్శించి అక్కడే ఒంగోలు ఆవు,పొట్టేలు, ముర్ర జాతి గేదెలు పరిశీలించారు. తదుపరి కలెక్టర్ రైతులకు 5 కిలోల పశుగ్రాస విత్తనాల సంచులను 75 శాతం రాయితీ తో 115 రూపాయలకే పంపిణీ చేశారు. పొట్టేళ్ల పంపిణీ పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు ఒక్కొక్కరికి రెండు పొట్టేళ్లు చొప్పున ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డి ఆర్ డి ఏ పిడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, తహసిల్దారు కుసుమకుమారి, శ్రీ విఘ్నేశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ అధినేత చంద్రమోహన్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.




# పొన్నవరం క్రాస్ రోడ్డులో గంజాయి పట్టివేత



వీరులపాడు మే 6, మనం న్యూస్ః వీరులపాడు మండలం పొన్నవరం గ్రామ శివారులో కంచికచర్ల వెళ్ళే క్రాస్ రోడ్డు వద్ద గంజాయి తరలింపుకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకున్న వీరులపాడు పోలీసులు, రాబడిని సమాచారం మేరకు యస్ఐ అభిమన్యు వారి సిబ్బందితో కలిసి మంగళవారం రోజు వాహనాలు తనిఖీలు చేస్తుండగా కంచికచర్ల నుంచి అల్లూరు వస్తున్న ఆటోలో అనుమానాస్పదంగా ప్రవర్తించి పారిపోవడానికి యత్నించిన యువకుడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిసగా అతని వద్ద 1 కేజి గంజాయి ఉన్నట్లు తెలిచింది. ఆ వ్యక్తి అల్లూరు గ్రామానికి చెందిన 23 సంవత్సరాల నీలం మణికంఠ గా గుర్తించిన్నారు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషనకు తరలిచటం జరిగింది.

# మాతృమూర్తి జ్ఞాపకార్థం ఉచిత భోజనం ఏర్పాటు

ఆర్డిఓ ఏ.కుమార్



తిరువూరు,మే6,(మనం న్యూస్)ః తిరువూరులోని అన్న క్యాంటీన్‌కు బుధవారం ఉచిత భోజనానికి స్పాన్సర్ చేసిన ఆర్డిఓ ఏ.కుమార్ కుటుంబ సభ్యులు. ఆర్డీవో గారి మాతృమూర్తి ఏ.లక్ష్మమ్మ గారి జ్ఞాపకార్థం సందర్భంగా ఈరోజు తిరువూరులో ఉన్న అన్నా క్యాంటీన్ లో నిరుపేదలకు ఉచితంగా భోజనాన్ని అందించనున్నట్లు తెలిపిన ఆర్డీవో సీఎం చంద్రబాబు చెప్పిన విధంగా ఎవరు ఆకలితో ఉండకూడదని 5 రూపాయలకే నిరుపేదల కడుపు నింపటానికి ఎంతో విజన్ తో అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపిన-ఆర్డీవో. ఇంట్లో ఏదైనా శుభకార్యాలు ఉంటే అన్నా క్యాంటీన్ లకు కుటుంబ సభ్యులు ఉచిత భోజనానికి స్పాన్సర్ చేయాలని ప్రజలను కోరిన-ఆర్డీవో.

# కన్నతండ్రికి కొడుకై నిలిచిన కుమార్తె



నూతక్కిలో

ఆదర్శప్రాయమైన అంత్యక్రియలు

మంగళగిరి, మే 6, మనం న్యూస్ ః సమాజంలో మారుతున్న ఆలోచనలకు ప్రతిరూపంగా గుంటూరు జిల్లా నూతక్కి గ్రామంలో ఒక అరుదైన మరియు ఆదర్శప్రాయమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆళ్ళ శంకర్ రెడ్డి ఈ నెల 4వ తేదీన మరణించగా, ఆయన అంత్యక్రియల విషయంలో కుమార్తె బొంతు నందేశ్వరి తీసుకున్న నిర్ణయం అందరినీ ఆలోచింపజేస్తోంది. సాధారణంగా హిందూ సంప్రదాయం ప్రకారం తండ్రి మరణిస్తే కుమారులు లేదా పురుష వారసులు మాత్రమే తలకొరివి పెట్టి కర్మకాండలు నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ. అయితే శంకర్ రెడ్డికి కుమారులు లేకపోవడంతో, ఆ బాధ్యతను తానే స్వీకరించాలని నందేశ్వరి నిర్ణయించుకుంది. పాతకాలపు కట్టుబాట్లను పక్కన పెట్టి, కన్నతండ్రిపై ఉన్న ప్రేమతో ఆమె స్వయంగా చితికి తలకొరివి పెట్టింది. అంతటితో ఆగకుండా, తండ్రి మరణం తర్వాత జరగాల్సిన అనంతర కర్మకాండలను కూడా కొడుకులాగే దగ్గరుండి శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఆడపిల్ల కూడా కుటుంబానికి వారసురాలేనని, బాధ్యతలను నిర్వహించడంలో పురుషులకు ఏమాత్రం తీసిపోరని ఆమె తన చర్య ద్వారా నిరూపించింది. ఈ దృశ్యం చూసిన గ్రామస్తులు ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. ఒక కుమార్తె తండ్రికి ఇవ్వాల్సిన అసలైన గౌరవం ఇదేనని, నందేశ్వరి ధైర్యం మరెంతో మందికి స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడారు. ఈ ఘటనపై స్పందించిన బంధువులు మరియు గ్రామ ప్రజలు, ప్రస్తుత ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇలాంటి సామాజిక మార్పులు అవసరమని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలు కేవలం ఇంటికే పరిమితం కాదని, కష్టకాలంలో కుటుంబాన్ని ఆదుకోవడంలోనూ, సంప్రదాయాలను గౌరవించడంలోనూ వారికి సమాన హక్కులు ఉన్నాయని ఈ సంఘటన మరోసారి చాటిచెప్పింది. ప్రస్తుతం ఈ విషయం గ్రామంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారి, నందేశ్వరి నిర్ణయంపై ప్రశంసలు కురుస్తున్నాయి.

# సూర కృష్ణపల్లవి కి అభినందనలు తెలియజేసిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు

నందిగామ, మే6,(మనం న్యూస్)ః ఇటీవల విడుదల అయిన (ఎస్ఎస్సి)పదవ తరగతి ఫలితల లో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి నందిగామ పట్టణం లో రెండో స్థానం లో నిలిచిన లింగాలపాడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ సూర కృష్ణా గారి కుమార్తె కృష్ణ పల్లవిని మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు బుధవారం ఉదయం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణపల్లవి ని ఉన్నతవిద్య లో కూడ రానించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు.



## నందిగామ ఆర్డీవోగా జి.అనిల్ కుమార్



**నందిగామ,మే6,(మనం న్యూస్)**: నందిగామ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా జి. అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. స్కిల్ డెవలప్మెంట్ శాఖలో పనిచేస్తూ పదోన్నతి పొందిన ఆయన నేడు ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, న్యాయపరమైన సమస్యలను వేగంగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తానన్నారు.

## ఏంటిఎంసి పరిధిలోని గ్రామాల్లో డ్రైనేజీలు తీయించలేని అధికారులు



**మంగళగిరి, మే06, మనంన్యూస్**: ఎం టి ఎం సి పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో మెయిన్ బజార్లో ఉన్న డ్రైనేజీలు అన్ని నిండిపోయి మురుగునీరు ఇళ్లలోనే నిలిచిపోయి దుర్గంధం ఎదజల్లుతుంది గతంలో అనేకసార్లు కార్పొరేషన్ సచివాలయ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవటం లేదు. ఈమధ్య ఒక 85 సంవత్సరాల పెద్దాయన ఇంట్లో పైపులో మురుగునీరు నిలిచిపోయి దుర్గంధం భరించలేక డ్రైనేజీ అతనే తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో పంచాయతీలుగా ఉన్నప్పుడే గ్రామ ప్రజాప్రతినిధులు దగ్గరుండి డ్రైనేజీలు తీయించేవారు. మమ్మలను కార్పొరేషన్ లో ఎందుకు చేర్చారా అని గ్రామ ప్రజలు బాధపడుతున్నారు ఏచిన్న సమస్య వచ్చిన కార్పొరేషన్ కార్యాలయం దగ్గరికి వెళ్లి చెప్పుకోమంటున్నారు సచివాలయం సిబ్బంది. కార్పొరేషన్ పేరు చెప్పి అనేక పన్నులను పెంచి పన్నులు వసూలు చేయడంలో నెంబర్ వన్ అని బహుమతులు తీసుకోవటం 365 రోజులు కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికులతో పని చేయిస్తున్నామని ర్యాంకులు తెచ్చుకుంటున్నారే తప్ప గ్రామాల్లో ఎక్కడ పనిచేస్తున్న పరిస్థితి లేదు. ఎక్కడైనా పని చేస్తున్నారా అంటే అది తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం వద్ద ప్రజా ప్రతినిధులు ఇళ్ల వద్ద పనిచేయిస్తున్నా పరిస్థితి ఇప్పటికైనా అధికారులు మేల్కొని గ్రామాల్లో పారిశుధ్య పనులు దగ్గరుండి చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కోనేరు సమస్యపై నందిగామ ఆర్డీఓకి హిందూ సంఘాల వినతి

**నందిగామ, మే6,(మనం న్యూస్)**: నందిగామ సుఖ శ్యామలాంబ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాత బస్టాండ్ వద్ద ఉన్న కోనేరు సమస్యపై నిరసనలు కొనసాగుతున్నాయి. 11వ రోజు ఆందోళనలో భాగంగా హిందూ సంఘాలు ఆర్డీవోకు మెమోరాండం అందించాయి. కోనేరును ప్రక్షాళన చేసి దేవాలయానికి అప్పగించాలని, ప్రజలందరికీ ఉపయోగపడేలా పుష్కరణ పనులు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



## అతుకులు లేని జాతీయజెండా తయారుచేసిన చేనేత కళాకారుడు

- **రామలింగ సత్యనారాయణను అభినందించిన మంత్రి లోకేష్**

**తాడేపల్లి, మే 6, మనం న్యూస్**: అశోక చక్రంతో సహా ఎటువంటి అతుకులు లేని జాతీయ జెండాను 8x12 సైజులో తయారుచేసి పలు అంతర్జాతీయ రికార్డులు సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ టాలెండ్ అవార్డు (ఫ్లుఫ్లుట్లు), భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్ రికారడ్స్ లో స్థానం సాధించిన రామలింగ సత్యనారాయణ... తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6x12 జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8x12 జాతీయ జెండాలను తయారుచేశారు. జాతీయ పతాక రూపశిల్పి శ్రీ పింగళి వెంకయ్య స్ఫూర్తితో తాను తయారు చేసిన జాతీయజెండా ఒక్కసారైనా ఎర్రకోట పై ఎగరాలి, భారత దేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాగా మన ఆంధ్రప్రదేశ్ కి గుర్తింపు రావాలన్నదే తన ఆకాంక్షగా రామలింగ సత్యనారాయణ చెప్పారు. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన చేనేత జాతీయ జెండా (8x12). ఏకరీతిగా అశోక్ చక్రంలో దారాల అల్లిక చాలా కష్టమైనది. చిన్న పొరపాటు వచ్చినా మరలా మొదటి నుంచి అల్లిక ప్రారంభించాలి. అందుకనే ఎక్కువ సమయం (సుమారు 6 నెలలు) తీసుకుంటుంది. అన్నీ సజావుగా సాగితే తొందరగా పూర్తి అవుతుందని అన్నారు. జాతీయ జెండాలోని అశోకచక్రం నేతలో రావాలంటే 1200 గళ్లు గ్రాఫ్ అవసరం. ఒక్క గడి తేడా లేకుండా, మూడు రంగుల దారాలు ఒకదానికి మరొకటి కలవకుండా లింక్ వేసుకుని నేయాల్సి ఉందని తెలిపారు. తన మనసుకు దగ్గరైన చేనేతతో అతుకులులేని జాతీయ జెండా తయారుచేసిన రామలింగ సత్యనారాయణ కృషిని మంత్రి లోకేష్ అభినందించారు.





## రసవత్తరంగా ఒంగోలు జాతి ఎడ్ల బండి లాగుడు పోటీలు



**నందిగామ, మే6,(మనం న్యూస్)**: నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరుణాళ్లు సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి జతలు పాల్గొన్నాయి. వేటపాలెం ఎడ్ల జత 4551 అడుగులతో మొదటి స్థానం సాధించగా, ఇతర జతలు కూడా గట్టి పోటీ ఇచ్చాయి. విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు.

## ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన

**నందిగామ, మే6,(మనం న్యూస్)**: నందిగామ మండలం కమ్మవారిపాలెంలో మంచినీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థులు బుధవారం ఆందోళన చేశారు. కమ్మవారిపాలెం గ్రామంలో రక్షిత మంచినీటి పథకం వద్ద మహిళలు ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన చేశారు. గ్రామంలో వారం రోజుల నుంచి మంచినీళ్లు రావటం లేదన్నారు. జలజీవన్ మిషన్ పథకం పనులు అసంపూర్తిగా ఉన్నాయని, గ్రామంలో అక్రమ మోటారు మంచి నీటి కనెక్షన్ లు తొలగించాలని డిమాండ్ చేశారు.



## పామర్రు ఆర్టీసీ బస్సుస్టాప్‌లో చలివేంద్రం ప్రారంభం



**పామర్రు, మే 6 (మనం న్యూస్ )**:నియోజకవర్గ కేంద్రంలోని బందర్ రోడ్డు ఆర్టీసీ బస్ స్టాప్ లో ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్ర యాణికుల దాహార్తిని తీర్చడా నికి ఏర్పాటు చేసిన ఈ చలివేం ద్రాన్ని మచిలీపట్నం ఆర్టీసీ డీఎం పెద్దిరాజులు బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల అవసరాల నిమిత్తంచలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్ర యాణికులు దప్పిక తీర్చుకో వడానికి చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. తొలి రోజు చలివేంద్రంలో ఉచితంగామజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రల్ సుబ్బారావు తో పాటు ఉమామహేశ్వరరావు ( మహేష్ ) స్థానిక ప్రజలుపలువురు పాల్గొన్నారు.

## సాకారం కానున్న ప్రజల ఆకాంక్ష

- **త్వరలో పూర్తి కానున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు**
- **ప్రాజెక్టు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం**
- **పలు సార్లు ఆ శాఖ మంత్రి నిమ్మల సందర్శన**
- **బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి వెల్లడి**

**మార్కాపురం,మే,6,(మనం న్యూస్)**: కరువు కాటకాలతో సతమతమవుతున్న మార్కాపురం జిల్లా ప్రజలకు త్వరలో కృష్ణా జలాలు అందనున్నాయని, దీంతో ఈ ప్రాంత ప్రజల కళ సాకారం కానుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరు రామచంద్రా రెడ్డి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ రామానాయుడు గత 20 మాసాల కాలంలో పలుసార్లు ప్రాజెక్టును సందర్శించి స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ మరోవైపు వేగవంతం చేయించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందా అని గత మూడు దశాబ్దాలుగా మార్కాపురం జిల్లా వాసులువెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి అయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 32 మండలాలలో 4 లక్షల 32 ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి డ్రింకింగ్ వాటర్ అందుతుందని అన్నారు. అంతే కాకుండా ముఖ్యంగా నూతన మార్కాపురం జిల్లాలో రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా ఎంతో మెరుగుపడతాయని ఆయన అన్నారు. నిర్మాణ పనులు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి ఈ ప్రాంత ప్రజలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలను అంతలా అన్యాయం చేసిన వైసీపీ పార్టీ ఇటీవల పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు పూర్తి చేయాలని రౌండ్ టేబుల్స్ సమావేశం నిర్వహించడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి రామచంద్రారెడ్డి విమర్శించారు.



# నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నవరపు ప్రభాకర్
- ఎఫ్ సి ఐ గోడౌన్ ఎదుట ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ

తాడేపల్లి, మే 6, మనం న్యూస్‌ః మేడే సందర్భంగా తాడేపల్లి కృష్ణ కెనాల్ రైల్వే జంక్షన్ ఎఫ్ సి ఐ గోడౌన్ ఎదుట మేడే సందర్భంగా ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. ముందుగా ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షత వహించగా ఏఐటియుసి మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర,ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై నల్ల చట్టాలను, నాలుగు ప్రమాదకర లేబర్కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.8 గంటల పని దినం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంస్థలను కాపాడలేని స్థితిలో ఉండడం బాధాకరమన్నారు. లేబర్ కోడ్ విధానాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ చట్టం కేవలం పెత్తందారి వ్యవస్థలకు ఉపయోగం ఉందన్నారు. కార్మికులకు తీవ్రని అన్యాయం జరుగుతుంద న్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మానికొండ డాంగే, తుడిమెల్ల వెంకటయ్య, ఆల్ ఇండియా ఎఫ్సీఐ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ దానబోయిన సుందరరావు యాదవ్,ఎఫ్ సి ఐ కార్మిక సభ్యులు బి.నాగయ్య,ఎం. గోపిరాజు, ఎన్. చిట్టీ బాబు, డి.ప్రహలదుడు, పి. వెంకటేశ్వరరావు,ఎం. మరియమ్మ,షేక్ కాశింబి,కుమారి, సి హెచ్ గోపాలరావు చౌదరి,పి. వాసు,డి. వీరాంజ నేయులు బి. జోషఫ్,ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఆర్డీవోగా వెన్నెల శ్రీను





విజయవాడ, మే,6,(మనం న్యూస్)ః విజయవాడ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీవో) వెన్నెల శ్రీను బుధవారం నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రెవెన్యూ సేవలతో పాటు ప్రజలకు అత్యంత పారదర్శకంగా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అందించడంలో ప్రత్యేక ముద్ర వేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీప్రియకు కలెక్టర్ సన్మానం



మంగళగిరి, మే06, మనం న్యూస్ ః మంగళగిరి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదో తరగతి విద్యార్థులలో అత్యధిక మార్కులు సాధించిన పెదవడ్లపూడికి చెందిన మధిర శ్రీ ప్రియను జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ సత్కరించారు. గుంటూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదవ తరగతి విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు మరియు ప్రధానోపాధ్యాయుల అభినందన సభ జరిగింది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన 46 మంది విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. వారిలో పెదవడ్లపూడి జడ్పీ హైస్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన మధిర శ్రీ ప్రియను కూడా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా, హైస్కూల్ హెచ్ఎం ఓ శైలజ పాల్గొన్నారు. కాగా కలెక్టర్ చే సత్కారం పొందిన విద్యార్థిని శ్రీ ప్రియను జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శ్రీమతి శైలజ, ఉపాధ్యాయులు వీ శ్రీ రామ్ ప్రసాద్, రామ సుబ్బారావు, హైస్కూల్ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శైలజ మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో హైస్కూల్లో 94 శాతం మంది విద్యార్థులు పాసయ్యారన్నారు. తమ హైస్కూల్ విద్యార్థిని శ్రీ ప్రియ, కలెక్టర్ చే సన్మానం పొందటం సంతోషంగా ఉందన్నారు.

# కొండ ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం

- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మా సంస్కృతి
- టిడిపి యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్



విజయవాడ తూర్పు మే 06 (మనం న్యూస్)ః పేదల కోసం పని చేయడం మా బాధ్యతని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మా సంస్కృతిని కూటమి ప్రభుత్వం మాటల్లో కాదు, పనిలో చూపిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. తూర్పు నియోజకవర్గంలోని కొండ ప్రాంత వాసుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని దశాబ్దాలుగా ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇప్పుడు న్యాయం జరుగుతోంది టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం నాడు 2, 3, 5, 6, 7 డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతాలలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ విస్తృతంగా పర్యటించి ఇళ్ళ పట్టాల సర్వేను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇళ్ల పట్టాల మంజూరుకు సంబంధించిన సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. పట్టాతో కూడిన సొంత స్థలం ప్రతి పేద కుటుంబానికి గౌరవం, భద్రత, భరోసా అనే లక్ష్యంతోనే 2018లో టీడీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాల మంజూరుకు పునాది వేసిందని తెలిపారు. అప్పుడు సర్వే పూర్తి అయి పట్టాలు ఇచ్చే సమయానికి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, వెనువెంటనే సాధారణ ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్ పడిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల ఆశలను పూర్తిగా విస్మరించి, ఇళ్ల పట్టాల ప్రక్రియను నిలిపివేసి 5 సంవత్సరాల పాటు ఎటువంటి పురోగతి లేకుండా పేదలను నిరాశలో ముంచిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటూ ఆగిపోయిన ప్రక్రియను తిరిగి ప్రారంభించడంతో కొండ ప్రాంతాలు, ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలకు ఇది గొప్ప అవకాశం దక్కిందన్నారు. సర్వే పూర్తయ్యాక ఇళ్ల పట్టాల మంజూరు ద్వారా వారికి చట్టబద్ధ హక్కులు లభించనున్నాయని, ఇళ్ల పట్టాలు అంటే కేవలం భూమి కాదని-అది ఒక కుటుంబానికి ఆత్మగౌరవం, ఆర్థిక భద్రత, బ్యాంక్ రుణాల అవకాశం, పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదన్నారు. ఈ నిర్ణయం పేదల జీవితాలను మార్చే దిశగా విప్లవాత్మక అడుగని.సర్వే సమయంలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో రెవిన్యూ అధికారులు, 2, 3, 5, 6, 7 డివిజన్ల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేకు సహకరించాలి



ఉయ్యూరు మే 6 (మనం న్యూస్)ః ముదునూరులో ఈనెల 11 నుండి జరిగే వ్యవసాయ భూముల రీసర్వేకు యజమాను లు సహకరించాలని మండల తహసీల్దార్ ఎం సురేశ్ కుమార్ అన్నారు. ఈనెల 11 నుండి ప్రారంభం కానున్న వ్యవసాయభూముల రీసర్వేపురస్కరించుకుని బుధవారం గ్రామస చివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రీసర్వేలో భాగంగా రైతుల అనుభవంలో ఉన్న విస్తీర్ణము కొలిచి నిర్ధారించుకుని వారి పేర్లను రెవెన్యూరికార్డులలో నమోదుచేస్తారని తెలిపారు. రీసర్వే సమయంలో రైతుల కు నిర్దేశించిన తేదీన వారి భూముల వద్ద అందుబాటులో ఉండి సరిహద్దులు నిర్ధారిం చుకోవాలని సూచించారు. సర్వే సమయంలో భూమి రికార్డులు, ఆధార్కార్డు అందుబా టులో ఉంచుకుని సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

## నేటి నుండి ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు

మండలపరిధిలో ఒకనెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమం గురువారం నుండి ప్రారంభిస్తున్నట్టు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నెలకు ఒక గ్రామం ఎంచుకుని నెలలో నాలుగు గురువారములు తహసీల్దార్తో పాటు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్క రిచనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమాన్ని ముదునూరు నుండి ప్రారంభిస్తున్నామని గ్రామప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మజ్జిగ పంపిణీ




పెనుగంచిప్రోలు,మే,6,(మనం న్యూస్)ః పెనుగంచిప్రోలు మండలంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, పెనుగంచిప్రోలు బ్రాంచ్ ఆధ్వర్యంలో, చైర్మన్ నెట్టెం రఘురాం ఆదేశాల మేరకు మజిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజిగ పంపిణీ చేయడం ద్వారా ఉపశమనం కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సేవా కార్యక్రమం ద్వారా కేడీసీసీ బ్యాంకు తమ సామాజిక బాధ్యతను మరొకసారి చాటుకుంది.రాబోయే రెండు మూడు రోజుల్లో ఉమ్మడి జిల్లాలోని అవసరమైన చోటా చైర్మన్ ఆదేశాల ప్రకారం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ౹౩అఇఖి చైర్మన్లు, తిరుపతమ్మ తల్లి దేవస్థానం ప్రతినిధులు, ౹౩అఇఖి సీఈఓలు, బ్యాంకు అధికారులు, సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.కార్యక్రమంలో కర్ల వెంకటనారాయణ (పెనుగంచిప్రోలు), అత్తులూరి అచ్యుతారావు (అనిగండ్లపాడు), పొందూరు నాగయ్య (గుమ్మడిదుర్రు), జి. పరశురాం (కొల్లికుళ్ళ), నెట్టెం దుర్గా భవాని (కొనకంచి), ఉమ్మినేని పుల్లారావు (ముండ్లపాడు), బి. సునీత గారు (నవాబుపేట), వేముల వెంకటేశ్వరరావు (తోటచర్ల), లంకా బాలాజీ (శనగపాడు), తిరుపతమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ , చీఫ్ మేనేజర్ పారుపల్లి దుర్గా ప్రసాద్ , మేనేజర్ రజనీకాంత్ , సూపర్వైజర్ లంకా బాలాజీ గారు మరియు బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

# కళాకారులకు చేయూత... కొండపల్లి బొమ్మలకు కొత్త దిశ



**▸▸ ఎక్స్పీరియన్స్ సెంటర్ను సందర్శించిన కలెక్టర్ లక్ష్మీశ**

విజయవాడ రూరల్, మే,6,మనం న్యూస్‌: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలోని కొండపల్లి బొమ్మల ఎక్స్పీరియన్స్ సెంటర్ను సందర్శించారు. ఇటీవల నిర్వహించిన కొండపల్లి బొమ్మల ఉత్సవం ఘన విజయం సాధించిన నేపథ్యంలో హస్తకళాకారులు సరికొత్త ఉత్సాహంతో వినూత్న డిజైన్లతో కళాత్మక వైభవాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణ, కళాకారులను ప్రోత్సహించే క్రమంలో కలెక్టర్ లక్ష్మీశ ఎక్స్పీరియన్స్ సెంటర్ను సందర్శించి, కళాకారులతో ముచ్చటించారు. సంప్రదాయ కళను ఆధునికతతో మేళవిస్తూ కొత్త డిజైన్లు రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. హస్తకళాకారుల ప్రగతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించిన కలెక్టర్, మార్కెట్ విస్తరణకు



అవసరమైన సాంకేతిక సహాయం, ప్రోత్సాహం అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. కొండపల్లి బొమ్మలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళకు అండగా ఎమ్మెల్యే



విజయవాడ సెంట్రల్ మే 0 6 (మనం న్యూస్‌): ఆర్థిక ఇబ్బందులు ఉన్న మహిళలకు పీ-4 లో భాగంగా ₹12,000 వేలు పాయలతో తన సొంత నిధులతో కుట్టు మిషన్ అందజేసిన యువనాయకులు బొండా సిద్దార్థ బుధవారం సాయంత్రం బి ఆర్ టి ఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 59వ డివిజన్ సింగ్నగర్ ప్రాంతానికి చెందిన ఎస్.కె . నజీరున్ కి ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కుట్టు మిషన్ను అందజేశారు. ఎమ్మెల్యే ని కలిసి. నజీరున్ గత కొన్ని నెలలుగా తమ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, జీవనోపాధి కోసం ఏదైనా ఉపాధి అవకాశాన్ని కల్పిస్తే ఎంతో మేలు జరుగుతుందని వినతి తెలిపారు, దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆమె పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆమెకు కుట్టు మిషన్ అందజేస్తే స్వయం ఉపాధి ద్వారా కుటుంబాన్ని పోషించుకోగలనని తెలుసుకున్నారు.దీనితో ఎమ్మెల్యే పి -4 కార్యక్రమంలో భాగంగా, మార్గదర్శకంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ బొండా సిద్దార్థ సొంత నిధులతో ₹12,000 విలువ చేసే కుట్టు మిషన్ను అదే రోజు సాయంత్రం కల్లా తెప్పించి నజీరున్ కి అందజేశారు.ఈ సందర్భంగా. నజీరున్ మాట్లాడుతూ:- తన సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించి ఉపాధి కల్పించేలా సహాయం చేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకి, అలాగే బొండా సిద్దార్థకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కుట్టు మిషన్ తన కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.




# ముఖ్యమంత్రి పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు



**▸▸ కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమష్టిగా కృషిచేయాలి**

**▸▸ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

(విజయవాడ,మనం బ్యూరో ): ఈ నెల 9వ తేదీన ఎ.కొండూరు మండలం మాధవరంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు.బుధవారం స్థానిక స్వర్ణ గ్రామం కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్ తో కలిసి రెవెన్యూ, పంచాయతీరాజ్, డీఆర్డీఏ, వ్యవసాయం, ఉద్యానం, రవాణా, సర్వే, పోలీసు తదితర సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రీసర్వే పూర్తయిన భూముల రైతులకు రాజముద్రతో పట్టాలు అందించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని.. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కార్యక్రమ వేదిక, అతిథులు కూర్చునే ఏర్పాట్లు, ప్రజల కోసం తగిన షెడ్లు, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లు, పారిశుధ్యం వంటి అంశాల్లో ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వీఐపీ రాకపోకల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మార్గమధ్యంలో తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. వాస్తవ ప్రగతిని ప్రతిబింబించేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు అత్యవసర వైద్య సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఫైర్ సర్వీసులు, విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణంలో సూచిక బోర్డులు, దిశా నిర్దేశకాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమం జరిగే ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాట్లను పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు.





# మానవత్వంతో పసికందును రక్షించిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు



**విజయవాడ సెంట్రల్ మే 06 (మనం న్యూస్ ):** పసికందును రక్షించిన పోలీసులు సాంకేతికత (సి సి . కెమెరాలు) సాయంతో తల్లిదండ్రుల గుర్తింపు - చిన్నారికి 'త్రినేత్రి'గా నామకరణం చేసిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్టీఆర్ .జిల్లా పోలీస్ కమిషనరేట్ కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలోని బాత్రూంలో అప్పుడే పుట్టిన పసికందును వదిలి వెళ్ళిన ఘటనలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు కృష్ణ లంక పోలీసులు అత్యంత వేగంగా స్పందించి చిన్నారిని రక్షించడమే కాకుండా, వారి తల్లిదండ్రులను గుర్తించి కౌన్సెలింగ్ అనంతరం క్షేమంగా వారి చెంతకు చేర్చారు.దర్యాప్తులో భాగంగా చిన్నారి లభ్యమైన వెంటనే పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డి.సి.పి.శ్రీ కృష్ణ కాంత్ పటేల్ సూచనలతో సౌత్ ఏ.సి.పి. లతాకుమారి పర్యవేక్షణలో కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ నాగరాజు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలు గా ఏర్పడి నగరంలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాలను ఆధారంగా చేసుకుని, పుటేజీని నిశితంగా పరిశీలించి, పసికందును వదిలి వెళ్ళిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ అనంతరం పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసుల తక్షణ స్పందన మరియు మానవీయ దృక్పథాన్ని అభినందిస్తూ పాలకొల్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ఇతర నాయకులతో. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అణగారిన వర్గాల పట్ల, ఆపదలో ఉన్న వారి పట్ల పోలీసులు చూపుతున్న చొరవను వారు కొనియాడారు.ఈ సందర్భంగా వారు సదరు పాపకు పేరు పెట్టమని పోలీస్ కమిషనర్ ని అడుగగా మూడవ కన్నులాంటి సి.సి. కెమెరాల ద్వారా పాప కుటుంబ సభ్యులను గుర్తించడం జరిగినందున మరియు నేర పరిశోధనలో సి.సి. కెమెరాల ప్రాధాన్యతను చాటిచెప్పేలా సదరు పాపకు 'త్రినేత్రి' అని నామకరణం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. 'సాంకేతికత కేవలం నేరస్తులను పట్టుకోవడానికే కాదు, ప్రాణాలను కాపాడటానికి కూడా ఉపయోగపడుతుందని ఈ ఘటన నిరూపించింది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.' తెలిపారు. ఈ ఘటనలో తల్లిదండ్రులను గుర్తించి పాపను తల్లిదండ్రుల వద్దకు చేర్చడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి కృష్ణ కాంత్ పటేల్ కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ నాగరాజు , మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ , సదరు పాప కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసీ చెక్కుఅందచేసిన వల్లభనేని వెంకట్రావు



**తాడేపల్లి, మే 6, మనం న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న ఒక్కరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్వోసీ చెక్కును రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు స్థానిక టీడీపీ నాయకులతో కలసి బుధవారం బాధితులకు అందచేశారు.

తాడేపల్లి 5 వ వార్డ్ కి చెందిన తుమ్మలపెంట వెంకటలక్ష్మికి 49,319/- వేల రూపాయల ఎల్వోసీ చెక్కును అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కును మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడి బోయిన భాస్కర్, నక్క నవీన్ రాజా, వినుకొండ సందీప్,పవన్ సాయి ,అచ్చారావు, చిన్ని యశ్వంత్, మొలబంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీసీతో ధైర్యసాహసాలు, క్రమశిక్షణ



**ఉయ్యూరు, మే 6 (మనం న్యూస్):** ఎన్సీసీ శిక్షణ విద్యార్థులకు అమూల్యమైన వరమని, దీనిల్ల క్రమశిక్షణతో పాటు ధైర్య సాహసాలు అలవడతాయని 8వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీ సర్, గ్రూప్ కెప్టెన్ కేవీ శ్రీనివాస్ అన్నారు. శ్రీవిశ్వశాంతి స్కూల్ ప్రాంగణంలో జరుగు తున్న ఎన్సీసీ క్యాడెట్లకు వార్షిక శిక్షణ శిబిరంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లా డారు. ఈసందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ విధానాలు, వరదలు, భూకంపాల సమయంలో చేట్టాల్సిన సహాయక చర్య లు, ప్రథమ చికిత్స తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ఎన్ గోపాలకృష్ణ,హెడ్ కానిస్టేబుల్ రసూల్, అనిల్ కుమార్ అవగాహన కల్పించారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై డాక్టర్ గోపీచంద్, సైబర్ భద్రతపై సీఐ టీవీవీ రామారావు అవగాహన కల్పించారు. ఏఓ లెఫ్టనెంట్ సూరజ్ సింగ్, 8వ నావెల్ కమాండింగ్ ఆఫీసర్ సుజిత్ కుమార్ కెరి యర్ గైడెన్స్ విద్యార్థులకు పలు విషయాలు తెలియచేశారు. జాన్సన్, సూరజ్, రోషన్ ప్రభాత్, హారిక తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మే,6,(మనం ప్రతినిధి):** కొండా వెంకటపయ్య కాలనీ, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, పార్వతి పురం, సంపత్ నగర్, రామానామ క్షేత్రం, అడపా వారి బజార్, ఆర్. అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాలకు తీరనున్న లో ఓల్టేజి సమస్య గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని సంపత్ నగర్లో సుమారు రూ.6.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన విద్యుత్ ఉపకేంద్రానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో కొండా వెంకటపయ్య కాలనీ, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, పార్వతి పురం, సంపత్ నగర్, రామానామ క్షేత్రం, అడపా వారి బజార్, ఆర్. అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాలకు తీరనున్న లో ఓల్టేజి సమస్య తీరనున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమలో అధిక జనాభా, ప్రభుత్వ కార్యాలయాల సమీకరణం వల్ల విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండటంతో రెండు సబ్స్టేషన్ల అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఉపకేంద్రంలో 1స5 ఇఅ పవర్ ట్రాన్స్ఫార్మర్తో పాటు నాలుగు 11 కేవీ ఫీడర్లు ఏర్పాటు చేయబడుతున్నాయని, ఈ ఉపకేంద్రం ద్వారా కొండా వెంకటపయ్య కాలనీ, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, పార్వతి పురం, సంపత్ నగర్, రామానామ క్షేత్రం, అడపా వారి బజార్, ఆర్. అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు వోల్టేజ్ సమస్యలు పూర్తిగా పరిష్కరమవుతాయని, లైన్ లాసెస్ గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. సుమారు 7500 మంది వినియోగదారులకు లబ్ధి చేకూరనున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా సురక్షిత తాగునీటి పథకాలకు కూడా నిరంతర విద్యుత్ అందుతుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచకుండా ప్రజలపై భారం తగ్గిస్తూ, చేనేత కార్మికులు, పూజారులకు ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ ప్యానెల్స్ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్ శాఖ అధికారులు సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారని అభినందిస్తూ, త్వరలో ఆర్. అగ్రహారం వద్ద మరో 33/11 కేవీ సబ్స్టేషన్కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ ఉపకేంద్రం రాబోయే 10 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించబడుతూ గుంటూరు పశ్చిమ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



# నాదెండ్ల భాస్కరరావుకి ప్రముఖుల నివాళులు

**విజయవాడ తూర్పు మే 06( మనం న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్ర పటానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. బుధవారం హైదరాబాద్ లోని నివాసంలో విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ఆయన కుమారులు ఏపీ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రినాదెండ్ల మనోహర్ ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, మే 6,మనం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 13వ తేదీన మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో పర్యటించనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పర్యటన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రైవేటు ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

ఏర్పాట్లలో ఎటువంటి లోటు పాటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు - అభివృద్ధి పథంలో తెలుగు తమ్ముళ్ళ సంకల్పం

- **రెండేళ్లలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు**
- **మహానాడును విజయవంతం చేద్దాం**
- **ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు**



నందిగామ,మే 6,(మనం న్యూస్): నందిగామ పట్టణంలోని రైతుపేట ఓసి క్లబ్లో బుధవారం నిర్వహించిన మండల మినీ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, నెల్లూరులో జరగబోయే మహానాడును ఘనవిజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈరోజు పార్టీకి వచ్చిన అధికారము సులభంగా రాలేదని, అనేకమంది కార్యకర్తల త్యాగాలు, కష్టాల ఫలితమేనని పేర్కొన్నారు.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారకరామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ పేదల కోసం పుట్టిన పార్టీ అని తెలిపారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.నందిగామ మండలంలో గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. పేదవాడికి కడుపునిండా భోజనం పెట్టే అన్న క్యాంటీన్ ను తిరిగి పునర్ధించుకున్నాము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో రూ.4 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని చెప్పారు. చెరువుకొమ్ముపాలెం లో డిఎంఎఫ్ నిధులతో రూ.40 లక్షల కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రూ.80 లక్షలతో 40 గోకులం షెడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మునగచర్ల గ్రామంలో రాష్ట్రంలోనే తొలి పైలట్ ప్రాజెక్టుగా రూ.12 లక్షలతో పశుసంవర్ధన సంరక్షణ షెడ్డు (అనిమల్ హాస్టల్) ను నిర్మించామని వెల్లడించారు. రైతుల ప్రయోజనార్ధం వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి రూ.15 కోట్లతో మరమ్మతులు చేపట్టామని చెప్పారు. అదే గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎంపీ నిధులతో రూ.40 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కమ్మవారిపాలెంలో మంగళ వాగు సమస్యకు రూ.20 లక్షలతో చప్తా నిర్మాణం, అడవిరావులపాడులో రూ.20 లక్షలతో నల్లవాగుపై వంతెన నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. నేషనల్ హైవే 65 నుండి కంచల రహదారిపై రూ.32 లక్షలతో వంతెన నిర్మాణం, అలాగే తుర్లపాడు మార్గంలో రూ.35 లక్షలతో మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. చెరువుకొమ్ముపాలెం ఖఆ రోడ్డుకు రూ.1 కోటి నిధులు మంజూరు చేయించామని, సీఎం సహాయనిధి ద్వారా రూ.65 లక్షల సహాయం అందించామని తెలిపారు. చివరగా, నెల్లూరులో జరగబోయే మహానాడులో నందిగామ నియోజకవర్గం నుంచి భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. మినీ మహానాడు కార్యక్రమంలో వివిధ హోదాల తెదేపా నేతలు,వివిధ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 50వ రోజు కొనసాగుతున్న యూత్ టైం బ్యాంక్ సేవలు

**విజయవాడ, మే, 6,(మనం ప్రతినిధి):** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా ఐఏఎస్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలు 50వ రోజు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్విరామంగా కొనసాగుతున్నాయని యువజన సర్వీసుల సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మరియు ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో సిబ్బంది కొరత రీత్యా యూత్ టైం బ్యాంక్ సర్వీసులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టితో మార్చి 16వ తేదీన ప్రారంభించారు. అప్పటినుండి ఈరోజు వరకు నిర్విరామంగా యూత్ టైం బ్యాంక్ సేవలు రోజుకి ఒక కాలేజ్ చొప్పున 30 నుంచి 40 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు టైం బ్యాంక్ సేవలో పాల్గొని వయోవృద్ధులకు, వికలాంగులకు, నడవలేని వారికి మరియు నిరక్షరాస్యులకు వారు హాస్పిటల్ ఆవరణంలోకి వచ్చిన వెంటనే వారికి ఓపిడి తీసి ఇవ్వడం, డాక్టర్ ను సంప్రదించడం, టెస్టులు చేయించడం మందులు తీసి ఆటో ఎక్కిచ్చేంత వరకు పేషెంట్ కి యూత్ టైం బ్యాంకు వాలంటీర్లు తోడుగా ఉండి వారికి వెచ్చించిన టైంను యూత్ టైం బ్యాంకులో నమోదవుతుంది. ఈ రోజు ఎస్ ఆర్ కె ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్జీవో క్యాంపస్ నావిగేషన్ వాలంటీర్లు మరియు వాసవి మహిళా మండలి వాలంటీర్లు వాలంటీర్లు 65 మంది సేవలు అందించారు. ఈ సేవలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేసినవారికి కలెక్టర్ గారు మెరిట్ సర్టిఫికెట్ కూడా ఇస్తున్నారు. ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఎన్జీవోలు భాగస్వామ్యం పొందాలని మరియు డిగ్రీ విద్యార్థులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు, ఇంటెన్షిప్, అప్రియెంటెన్షిప్ చేయదలచుకున్న వారు యూత్ టైం బ్యాంకు ఉపయోగించుకోవాలని వారి పని గంటలు పూర్తి అయిన తర్వాత వారికి కలెక్టర్ గారిచే సర్టిఫికెట్ ఇస్తామని, ఈ సేవలు ఉపయోగించుకోవడం వల్ల పేషంట్లకు, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు వస్తుందని యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. 50 రోజులలో ఈ సేవలను 1682 మంది వాలంటీర్లు, 3901 మంది పేషెంట్లకు మరియు 6448 గంటలు సేవలందించారు. ఈ సేవలను చేయదలుచుకున్నవారు ముఖ్యకారినిర్వాహణాధికారి, యువజన సంక్షేమ శాఖ ఎన్టీఆర్ జిల్లా మొబైల్ నెంబర్ ను 9849909069 సంప్రదించవచ్చని తెలిపారు.






# సప్లమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలి



**గుంటూరు, మే 6,మనం న్యూస్ ప్రతినిధి :**పదవి తరగతి సప్లమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. పదవి తరగతి సప్లమెంటరీ పరీక్షలు, ఒకటవ తరగతిలో పిల్లలను చేర్పించడంపై బుధవారం జిల్లా కలెక్టర్ విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు స్టడీ అవర్స్ విధిగా జరగాలని ఆదేశించారు. 20 రోజుల పాటు జరిగే స్టడీ అవర్స్ లో విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించాలని, మంచి తర్ఫీదు అందించి వారిలో విజ్ఞాన తృష్ణ పెంచడంతో పాటు సమర్థత పెంచాలని అన్నారు. ప్రతి ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు ఇందులో శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థి ఏ సబ్జెక్టు లో ఫెయిల్ అయినా, ఉపాధ్యాయులు అందరూ బాధ్యత వహిస్తారని హెచ్చరించారు. పదవ తరగతిలో తప్పిన విద్యార్థులు అందరూ సప్లిమెంటరీ పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు స్వయంగా ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా పరీక్షలు రాసి వారి భవిష్యత్తుకు పునాదులు పడాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరాలి

ఐదవ సంవత్సరం పూర్తి చేసుకున్న ప్రతి చిన్నారి ఒకటవ తరగతికి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని జిల్లా కలెక్టర్ అన్నారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సిబ్బంది అంచనాల మేరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన చిన్నారులు 22,672 మంది ఉన్నారని, అయితే కనీసం 12,470 మంది పిల్లలను చేర్పించాలని లక్ష్యం నిర్ణయించడం జరిగిందన్నారు. లక్ష్యం సాధించాలని స్పష్టం చేశారు. ఒకటవ తరగతిలోకి ఇప్పటి వరకు 30 శాతం మాత్రమే ఎన్రోల్మెంట్ జరిగిందన్నారు. మంగళగిరి, గుంటూరు, తెనాలి, కొల్లిపర, చేబ్రోలు మండలాలు లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నుండి ఐదు సంవత్సరాలు నిండి బయటకు వస్తున్న చిన్నారులు 10,679 మంది ఉన్నారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ప్రధాన ఉపాధ్యాయుడు సమన్వయం చేసుకోవడం ద్వారా ఆ చిన్నారులు అందరిని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించవచ్చని చెప్పారు. పాఠశాలకు అనుసంధానం అయిన అంగన్వాడీ కేంద్రాలను ప్రణాళిక ప్రకారం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఇతర ప్లే స్కూల్స్ ను కూడా గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలలో ఎన్రోల్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యాధికులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, మౌళిక వసతులు, క్రీడా మైదానం ఉన్నాయని, ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఒత్తిడి లేని విద్యను పొందుతున్నారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పైసా ఖర్చు లేక ప్రామాణిక విద్య పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలలో నో వేకెన్సీ బోర్డులు కనిపించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఎన్రోల్మెంట్ లో గుంటూరు జిల్లా ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన పాల్గొన్నారు.

# భారతదేశ బంగారం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఎలక్ట్రానిక్ గోల్ రసీదులను ప్రారంభించిన ఎన్ఎస్ఈ

విజయవాడ, మే 6 (మనం న్యూస్): నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ౖాఖీఉ) ఎలక్ట్రానిక్ గోల్ రసీదులు (ఉఎఖ)ను కొత్త విభాగంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలోని సంప్రదాయ బంగారం మార్కెట్కు పారదర్శకత, సామర్థ్యం మరియు అధికారికతను తీసుకురావడానికి ఈ పరివర్తనాత్మక కార్యక్రమం రూపొందించబడింది. మే 04, 2026న జరిగిన ఈ మైలురాయి ప్రారంభం, భౌతిక బంగారం మరియు ఆర్థిక మార్కెట్ల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇది విలువైన లోహాల్లో వ్యాపారం కోసం నియంత్రిత, సురక్షితమైన మరియు సాంకేతికంగా అభివృద్ధి చెందిన వేదికను అందిస్తుంది. ఉఎఖలు అంటే భౌతిక బంగారం యాజమాన్యాన్ని సూచించే డీమెటీరియలైజ్డ్ సెక్యూరిటీలు. ఇవి సెబీ (ఖీఉఆఐ) గుర్తింపు పొందిన ఖజానాల్లో సురక్షితంగా నిల్వ చేయబడి, డిపాజిటరీల ద్వారా ఎలక్ట్రానిక్ రూపంలో నిర్వహించబడతాయి. ప్రతి ఉఎఖకు సమానమైన భౌతిక బంగారం మద్దతుగా ఉంటుంది మరియు ఇవి ఎక్స్ఛేంజ్లో ట్రేడింగ్కు అందుబాటులో ఉంటాయి. దీని ద్వారా బంగారం సులభంగా మరియు పారదర్శకంగా అధికారిక ఆర్థిక వ్యవస్థలో భాగమవుతుంది. ఈ ప్రారంభంతో,ౖాఖీఉ బంగారం వ్యాపారం కోసం బలమైన మరియు పారదర్శక ఎకోసిస్టమ్ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సమర్థవంతమైన ధరల నిర్ణయం, మెరుగైన మార్కెట్ భాగస్వామ్యం సాధ్యమవుతాయి. అలాగే, ఆభరణాల వ్యాపారులు, రిఫైనర్లు, ట్రేడర్లు మరియు సంస్థాగత పెట్టుబడిదారులు వంటి వాటాదారుల్లో విశ్వాసాన్ని పెంచడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ౖాఖీఉ ఒక 1000 గ్రాముల గోల్ బార్ను ఎలక్ట్రానిక్ గోల్ రసీదుగా (ఉఎఖ) విజయవంతంగా డీమెటీరియలైజ్ చేసింది. ఇది భౌతిక బంగారాన్ని నియంత్రిత ఎకో సిస్టంలో సురక్షితంగా, ట్రేడింగ్కు అనుకూలమైన ఎలక్ట్రానిక్ రూపంలోకి మార్పు చేసిన కీలక దశగా నిలిచింది. ఈ మైలురాయి,ౖాఖీఉ యొక్క ఉఎఖ ఫ్రేమ్వర్క్ కార్యాచరణ సిద్ధతను మరియు బంగారంలో సమర్థవంతమైన, పారదర్శకమైన, డెలివరీ-ఆధారిత ట్రేడింగ్ను సులభతరం చేసే సామర్థ్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. మిస్టర్ శ్రీరామ్ కృష్ణన్, చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఇళ్ప్ర),ౖాఖీఉ ఇలా తెలిపారు:ౖాఖీఉలో ఎలక్ట్రానిక్ గోల్ రసీదుల ప్రవేశం, భారతదేశం తన అత్యంత విలువైన ఆస్తి అయిన బంగారంతో వ్యవహరించే విధానంలో ఒక కీలకమైన మార్పును సూచిస్తుంది.ౖాఖీఉ యొక్క బలమైన సాంకేతికత మరియు లిక్విడిటీ ఫ్రేమ్వర్క్ను ఉపయోగిస్తూ, మేము బంగారం పెట్టుబడులను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాము-దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులు పారదర్శకతతో మరియు విశ్వాసంతో ట్రేడింగ్ చేయగలుగుతారు. బంగారంలో పెట్టుబడులకు సురక్షితమైన, డిజిటల్ మరియు సులభమైన మార్గాన్ని అందించడం ద్వారా, మేము దీన్ని ఆధునిక మరియు సమగ్ర ఆస్తి తరగతిగా స్థాపిస్తున్నాము. దీని ద్వారా విభిన్నమైన ధర సూచీలపై ఆధారపడటాన్ని తగ్గించి, ఆర్థిక చేరికను మరింత విస్తరించగలమని మేము నమ్ముతున్నాము. ఎలక్ట్రానిక్ హోల్డింగ్, హామీ నాణ్యత మరియు భౌతిక-డిజిటల్ రూపాల మధ్య సులభమైన మార్పిడిని అందించడం ద్వారా, ఉఎఖలు పెట్టుబడిదారులకు చిన్న మొత్తాల్లో కూడా బంగారం మార్కెట్లో పాల్గొనే అవకాశం ఇస్తాయి. డీమాట్ రూపంలో ఉన్న ఇతర ఆర్థిక సాధనాల మాదిరిగానే మెరుగైన లిక్విడిటీ మరియు సౌలభ్యాన్ని అందిస్తూ, బంగారం పెట్టుబడిని మరింత సులభం మరియు సమర్థవంతంగా మారుస్తుంది.

# చీఫ్ సెక్రటరీ ని కలిసిన ఏపీ ఎన్ జి జి ఓ నేతలు

విజయవాడ సెంట్రల్ మే 06 (మనం న్యూస్ )ః నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కొత్త జిల్లా కేంద్రాలలో 16% హెచ్ ఆర్ ఏ కోసం అభ్యర్థన. వెలగపూడి సచివాలయంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ ఆధ్వర్యంలో నేతలు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శ్రీ సాయి ప్రసాద్ ని కలిసి ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ అంశాలపై వినతి పత్రాలను అందజేశారు. ముఖ్యంగా ఇటీవల నూతనంగా.ఏర్పాటు చేసిన మార్కాపురం రంపచోడవరం పోలవరం జిల్లా కేంద్రాలలో ఉద్యోగులందరికీ కూడా 16% హెచ్ ఆర్ ఏ ఇవ్వాల్సిందిగా రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. అంతకుముందు ఏర్పాటుచేసిన ప్రతి జిల్లా కేంద్రాలలోనూ ఉద్యోగులకు 16% వర్తిస్తుంది. దాని ప్రకారం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులకు కూడా 16 శాతం ఇంటి అద్దె ఎలవెన్సులను నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. ఈ విషయంలో తక్షణమే స్పందించిన చీఫ్ సెక్రటరీ సత్వరమే నిర్ణయం తీసుకునే దిశలో చర్యలు ఉంటాయని ఉద్యోగ సంఘాల నాయకులకు తెలియజేశారు. ఉద్యోగులకు సంబంధించిన అన్ని అంశాలలో ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్మాణాత్మకమగ ప్రజల ముంగిటకు తీసుకెళ్లడానికి ఉద్యోగులంతా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, , రాష్ట్ర కార్యదర్శి శ్రీ రజనీష్ బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు , విజయవాడ సిటీ ప్రెసిడెంట్ సివిఆర్ ప్రసాద్ , క్యాపిటల్ సిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ₹సిహెచ్ శ్రీధర్ , పాల్గొన్నారు



# ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటమే లక్ష్యం

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ

విజయవాడ,మే,6,(మనం న్యూస్) ః ఎన్టీఆర్ జిల్లాతేదీ: 06.05.2026ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తెలియజేయునదేమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వారు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు తాలీమ్-ఎ-హునర్ (వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్) అనే ప్రతిష్టాత్మక విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే ప్రభుత్వ లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఈ పథకం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో 100% ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐఖీ-ఒఉఉ,ౢాఉఉఖీ, ఉఅఋఉఖీ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడును.

### ప్రధాన లక్షణాలు:

- కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్య
- ఐఐఖీ-ఒఉఉ,ౢాఉఉఖీ, ఉఅఋఉఖీలకు ఉచిత శిక్షణ
- హాస్టల్, భోజనం, పుస్తకాలు పూర్తిగా ఉచితం
- బాలికలకు 33% రిజర్వేషన్

### అర్హతలు:

- 2025-26 విద్యా సంవత్సరంలో ఖీఖీఇ (10వ తరగతి) ఉత్తీర్ణులై 450 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ సాధించిన ముస్లిం విద్యార్థులు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు కావాలి
- వైట్ రేషన్ కార్డు / లో ఇన్కమ్ గ్రూప్ (ఔఐఎ) కుటుంబాలకు చెందినవారు కావాలి

### ఎంపిక విధానం:

- ఞఆధారిత టాలెంట్ టెస్ట్ (75 మార్కులు, వ్యవధి: 3 గంటలు) ద్వారా ఎంపిక
- ప్రశ్నలు ఖీఖీఇ సిలబస్లోని గణితం, ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్ నుండి ఉంటాయి
- మొత్తం 250 మంది విద్యార్థులు మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడతారు

### ముఖ్య తేదీలు:

- దరఖాస్తుల ప్రారంభ తేదీ: 06-05-2026
- దరఖాస్తుల చివరి తేదీ: 12-05-2026
- పరీక్ష తేదీ: 17-05-2026 (ఆదివారం)

### దరఖాస్తు విధానం:

అర్హత గల విద్యార్థులు క్రింది వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు
https://apwaqfboard.el91.com/RE/
రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుంది.
ఎన్టీఆర్ జిల్లా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి భవిష్యత్తును సాధించగలరు.

### మరిన్ని వివరాల కోసం సంప్రదించండి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయం, విజయవాడ
=ౖ ఫోన్: 6303325356, 8978452495
=ఇమెయిల్: ర్ఖీజ్ఛీఖ్బిజ్ౖఋఝజీటఋజ్ౖఋఝ్ఛజీజూ.ఛౌఝ

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే




జగ్గయ్యపేట మే 06 మనం న్యూసః జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామానికి చెందిన గోనుగుంట్ల కృష్ణమూర్తి మరియు ఉమ్మడి కృష్ణ గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భారీగా వైద్య ఖర్చులు చేయాల్సి వచ్చింది. ఈ విషయాన్ని మంగొల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ౖఇ కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన తాతయ్య గారు ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి గోనుగుంట్ల కృష్ణమూర్తి క్ష80,000 ఉమ్మడి కృష్ణ క్ష43,000 ఆర్థిక సహాయం మంజూరైంది. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని తమ నివాసంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధితులకు స్వయంగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మన్నె నారాయణరావు ,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుంచపర్తి నాగేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.